ఓ వెన్నెలా తెలిపేదెలా... ఓ నేస్తమా పిలిచేదెలా..

కళ్ళు కళ్ళు కలిసాయంట  వలపే పువ్వై పూసిందంట

నమ్మినవారే పువ్వుని కోస్తే నీ యదలో బాధ తీరేదెట్టా || కళ్ళు కళ్ళు || ఓ వెన్నెలా తెలిపేదెలా...

జడివాన నింగిని తడిచేయునా గంధాలు పువ్వుని విడిపోవునా

నన్నడిగి ప్రేమ యద చేరెనా వలదన్న యదను విడిపోవునా

మరిచాను అన్నా మరిచేదెలా మరిచాక నేను బ్రతికేదెలా ఓ వెన్నెలా తెలిపేదెలా...

వలపించు హృదయం ఒకటే కదా ఎడం అయితే బ్రతుకు బరువే కదా

నిలిపాను ప్రాణం నీకోసమే కలనైన కూడా నీ ధ్యానమే

మదిలోని ప్రేమ చనిపోదులే ఏనాటికైనా నిను చేరులే || ఓ వెన్నెలా ||

www.telugulyrics.org



Contributed By: Narayana Swamy